ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 15-02-2015

విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవను ప్రధానమంత్రి నరేంద్ర మోడి అభినందించారు. విద్యుత్ విషయంలో తెలంగాణ ప్రభుత్వపు నూతన ఆవిష్కరణలను, ఆలోచనా విధానాన్ని, అనుసరిస్తున్న మార్గాలను స్వాగతించారు. న్యూ ఢిల్లీలో ఆదివారం జరిగిన న్యూ అండ్ రినీవబుల్ ఎనర్జీ (నూతన, సాంప్రదాయేతర ఇంధనం) ఇన్వెస్టర్స్ సదస్సులో ప్రధాన మంత్రి తెలంగాణ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. 13వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన కార్యక్రమాల అమలు సందర్భంలో విద్యుత్ రంగాన్ని తీర్చిదిద్దడంలో తెలంగాణలోని పది జిల్లాలు మంచి ఫలితాలు సాధించాయన్నారు. దేశంలో మెరుగైన ఫలితాలు సాధించిన 12 రాష్ట్రాల్లో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కూడా ఉండడం అభినందనీయమన్నారు. గత కొద్ది నెలలుగా సౌర విద్యుత్ తో పాటు నూతన, సాంప్రదాయేతర ఇంధన వనరులను అమలులోకి తెచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అవార్డు అందించారు. విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి, ఇంధన శాఖ కార్యదర్శి అరవింద్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రయత్నాలను ప్రధాని అభినందించడం పట్ల ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రశంస తమకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

---------------------------------------------------------------------------------------

సిపిఆర్ఓ టు సియం